శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## వైభవంగా సంగమేశ్వరుని శేషవాహనోత్సవం



**సంగం ఏప్రిల్ 6 ప్రభాతవార్త** సంగమేశ్వరుని బ్రహోత్సవాలలో భాగంగా గురువారం అత్యంత భక్తి శ్రద్దలతో ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తు ధ్వజారోహణం చేశారు. ధ్వజారోహణం అనంతరం భక్తులకు కొడిముద్దను అందజేశారు. అత్యంత వైభవంగా శేషవాహనోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి వారు గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రసాదాలు స్వీకరించారు.

**శేషవాహనోత్సవం**

రాత్రికి కామాక్షిసమేతుడైన సంగమేశ్వరస్వామి భక్తులకు శేషవాహనంపై దర్శనమిచ్చారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## నగరమేయర్, పోలీసులకు మధ్య వాగ్వివాదం

**నెల్లూరుక్రైమ్, ఏప్రేల్6, ప్రభాతవార్త:** రూరల్ శాసనసభ్యుడు శ్రీధర్‌రెడ్డి గురువారం చేపడుతున్న జలదీక్షకు సంఘీభావం తెలిపేందుకు నగరమేయర్ పోట్లూరి శ్రవంతి ఎంఎల్ఎ నివాసానికి వెల్తుండగా మార్గమద్యలో మేయర్‌కారును పోలీసులు ఆపివేయడంతో కొంతసేపు ఇరువర్గాలమద్య వాదోపవాదాలు జరిగాయి. మేయర్ మాట్లాడుతు నగర ప్రథమ పౌరురాలికి ఇటువంటి ఇబ్బందులు తలెత్తితే రూరల్ కార్యకర్తల భవిషత్ తలచుకుంటేనే భయం వేస్తుందని పేర్కొన్నారు. రాజకీయనాయకులు పోలీసులు అందరుకూడా ప్రజల సమస్యలు దూరంచేయాలేకాని ప్రజలకోసం పోరాడేవారినిఇబ్బందిపెట్టడం మంచిపద్దతికాదని హితవుపలికారు. జనార్దన్, మురహరి, సాయిసునీల్, రూరల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయం



**వెంకటాచలం ఏప్రిల్ 6 ప్రభాతవార్త** అభివృద్ధి సంక్షేమమే ద్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని, మహిళలను రంగాలో పురుషులతో సమానంగా రాణించాలనే లక్ష్యంతో పని చేయటం జరుగుతుందని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సూచించారు. మండల పరిదిలోని మండల పరిదిలోని కురిచర్లపాడు గ్రామంలో గడప గడప కార్యక్రములో మంత్రి కాకాణి పాల్గోన్నారు. మాట తప్పకుండా ఇచ్చిన ప్రతి హమీని అమలు చేస్తున్న ఘనత, ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. పేదరికం వలన ఎవ్వరు ఇబ్బంది పడకూడదని కుటుంబాలకు ఆర్దిక బరోసా కల్పిస్తే ఆర్దిక స్వావలంబన సాదించి సంతోషంగా జీవించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమా కార్యక్రములు అమలు చేస్తున్నారు. సంక్షేమా పథకాలు అమలు విషయంలో ప్రజలు సంతోషం వ్యక్త చేయటం జరుగుతుందన్నారు.

చేయూత, అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, వాహన మిత్ర, ఈబీసి నేస్తం, అనేక పదకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని మహిళలను సోంత అక్కా చెల్లెలుగా బావించి, పాదయాత్రలో ఇచ్చిన హమీ మేరకు స్వయం, సహయక సభ్యులకు అసరా మూడో విడత నిధులను సిఎం విడుదల చేస్తున్నారన్నారు. ఎలాంటి అవనీతికి తావులేకుండా పారదర్శకంగా నేరుగా మహిళలు ఖాతాలో నగదును జమ చేయటం జరుగుతుందన్నారు. పెద్ద మెత్తంలో ఒక పదకానికి నిదులు కేటాయించడం గతంతో ఎన్నడు లేదన్నారు. కరోనా వంటి పరిస్దితిలో కూడ ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే రెండు విడతలు మంజూరు చేసి మూడు విడత నిదులు మంజూరు చేశారన్నారు. ప్రభుత్వ అందిస్తున్న సహయాన్ని సద్వినియోగం చేసుకోని విబిన్న తరహ జీవనోపాదులు ఎచ్చుకోని ఆర్దిక సుస్దిరత సాదించాలన్నారు. అనంతరం ఈకార్యక్రములో ఎంపీడివో సుస్మిత, ,జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య రామచంద్రయ్య తదితరులు పాల్గోన్నారు.

## గరుడవాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన చెన్నకేశవుడు



**వింజమూరు, ఏప్రిల్6ప్రభాతవార్త:** వింజమూరులోని యర్రబల్లిపాళెంలో వెలసియున్న శ్రీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు బుధవారం రాత్రి గరుడవాహనంపై ఊరేగారు. నడిమూరు భక్తులు ఉభయకర్తలుగా స్వామివారికి పూజా కార్యక్రమాలకు సంబంధించిన సామాగ్రిని భాజాభజంత్రీలు, మంగళవాయిధ్యాల నడుమ ఆలయానికి చేరుకున్నారు. శ్రీచెన్నకేశవా అంటూ నినాదాలు చేస్తూ ఉభయాన్ని స్వామివారి వద్దకు చేర్చారు . ఉభయకర్తలు తెచ్చిన పూజాసామాగ్రితో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామివారిని సుగంధ పుష్పమాలలతో అలంకరించి గరుట్మంతునిపై ఉంచారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఊరేగింపు సాగింది. భక్తుల ఏర్పాటు చేసిన చలవపందిళ్ళలో స్వామివారు సేద దీరుతూ ఊరేగారు. ఆలయ ధర్మకర్తలు కార్యక్రమాలను గణపం వెంకటరమణారెడ్డి, గణపం సుదర్శన్‌రెడ్డిలు పర్యవేక్షించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులు కిక్కిరిసి పోయారు.

## వైభవంగా సీతారాముల గ్రామోత్సవం

**చేజర్ల, ఏప్రిల్6ప్రభాతవార్త:** చేజర్ల మండలం ఆదూరుపల్లిలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా గురువారం తెల్లవారుజామున గ్రామోత్సవం వైభవంగా జరిగింది. స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి గ్రామోత్సవం నిర్వహించారు. టమోట, ముల్లంగి, కాప్సికం లాంటి కూరగాయలతో తయారు చేసిన అలంకరణ చూవరులను ఆకట్టుకుంది .హనుమంతు వాహనంపై ఆశీనులైన సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వాములు చూడముచ్చటగా అలంకరించారు. ఈ ఉత్సవం గ్రామంలోని అన్ని వీధుల్లోను సాగింది. భాజాభజంత్రీలు, మంగళవాయిధ్యాలు, బాణాసంచా మోతల నడుమ గ్రామస్తులందరూ కలసి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం రామాలయం ముందు ఉట్టిమహోత్సవ కార్యక్రామాన్ని ఏర్పాటు చేశారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ ఉట్టిమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ వసంతోత్సవంతో స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించారు.

భక్తులు వసంతం , కొబ్బరికాయలను స్వామి, అమ్మవార్లకు నైవేధ్యంగా అందించారు. సాయంత్రం అశ్వవాహనంపై సీతారామలక్ష్మణ ఆంజనేయుల పారువేట కార్యక్రమం నిర్వహించారు.

ఈసందర్భంగా డిజె కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సినిమా పాటలకు కోలాటం ప్రదర్శించే బృందం ద్వారా ఏర్పాటు చేసిన కోలాటల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అందరూ ఒకే యూనిఫాంలో ఉంటూ పాటలకనువుగా కోలాటం నిర్వహించారు. గ్రామ శివార్లలో పారువేట కార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. బాణాసంచా , తప్పెట్ల మోతల మధ్య అంగరంగ వైభవంగా నవమి ఉత్సవాలను నిర్వహించారు.



## దేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యం



**నెల్లూరు ఏప్రిల్ 6, ప్రభాతవార్త- వైద్యం** భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నాడని భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ తెలిపారు. గురువారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో భరత్‌కుమార్ ఆపార్టీ జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1951 నుంచి 1977 వరకు జనసంఘ్ పార్టీగా ఉండి 1977 నుండి 1980 ఏప్రిల్ 6 వరకు జనతా పార్టీగా మారి 1980 నుంచి పూర్తిగా భారతీయ జనతా పార్టీగా ఏర్పడి నేడు పార్లమెంటులో 300 పైచిలుకు సొంతగా సీట్లు పొంది భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించి విశ్వగురువుగా ముందుకెళుతున్న బీజేపీ దేశాన్ని కూడా విశ్వగురువుగా తయారు చేయ్యాలనే దిశగా అడుగులు వేస్తోందన్నారు. నాయకులు బి.శ్రీనివాసులు, యర్రబోలు.రాజేష్, కుడుముల.గిరికుమార్‌గౌడ్, గడ్డం.విజయకుమార్, ఫణిరాజు, బుజ్జమ్మ, పెంచలయ్య, కోసూరు.బాలయ్య, మండ్ల.ఈశ్వరయ్య, పెద్దరోశయ్య, లోకేష్, అశోక్‌నాయుడు, సత్యనారాయణ, మస్తానయ్య, చిన్నారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వేణుగోపాల్‌గౌడ్, నారాయణరావు, గుంజి.శ్రీనివాసులు, రవి పాల్గొన్నారు.

## చెన్ను బాలకృష్ణారెడ్డికి నివాళులర్పించిన పలువురు నాయకులు





**తానంచర్ల(రాపూరు), ఏప్రిల్06ప్రభాతవార్త** రాపూరు మండల పరిషత్ అధ్యక్షుడు దివంగత చెన్ను బాలకృష్ణా రెడ్డి (76), ఉత్తర క్రియలు గురువారంతానంచర్ల గ్రామంలోని చెన్ను గార్డెన్స్‌లో జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిద పార్టీలకు చెందిన నాయకులతో పాటు కర్నాటక రాష్టానికి చెందిన పలువురు వ్యాపారవెత్తలు హాజరై నివాళులర్పించారు.

వెంకటగి, ఉదయగిరి ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరషత్ ఛైర్మన్ ఆనం అరుణమ్మ, తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు, రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు బోమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, చెంచల బాబు యాదవ్, మాజీ జిల్లా కేంద్ర సహాకార బ్యాంకు ఛైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఆధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి, ఉదయగిరి మాజీ ఏమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గం టిడిపి నేత బోలిగర్ల మస్తాన్ యాదవ్, నారాయణా విద్యాసంస్థల పర్యవేక్షకుడు ప్రభాకర్ రెడ్డి, రాపూరు మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధురెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డి, బత్తినపట్టాభి రామి రెడ్డి లు ఈ కార్యక్రమానికి హాజరై చెన్ను బాలకృష్ణా రెడ్డి చిత్రపటానికి పూలతో నివాళుఅర్పించివారి కుటుంబ సభ్యులను పరమార్శించారు.

## కోనలో గజవాహనంపై ఊరేగిన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి



**పెంచలకోన(రాపూరు), ఏప్రిల్06 ప్రభాతవార్త** పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలలో భాగంగా గురువారం స్వామి గజవాహనంపై కోనలోని మాఢవీదులలో ఊరేగినారు. ఇందులో బాగంగా స్వామి వారికి విశేషపూజలు, పూల అలంకరణ నిర్వహించారు. స్వామి వారికి పాలు, పేరుగు, తేనే, నెయ్యి, చందనం, కుంకుమ, పసుపు, పలురకాలైన పండ్ల రసాలు, సుగంద ద్రవ్యాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం(అభిషేకం), నిర్వహించారు. అనంతరం రాత్రి 8 గంటలకు స్వామి వారికి గజవాహన సేవ కోనలోని మాఢవీధులలో వైభవంగా నిర్వహించారు. తదుపరి మహాపూర్ణాహుతి, కుంభప్రోక్షణ నిర్వహాంచారు. దీంతో స్వామి వారికి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు ముగిసాయి. ఈ పవిత్రోత్సవాలలో పాల్గోన్న భక్తులకు కావలసిన ఏర్పాట్లును ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, సిబ్బంది లక్ష్మీనారాయణ, సారధీ, ఇతర సిబ్బంది పర్యవేక్షించగా, స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, గుండ్లూరు శశి స్వామి, త్రినాథ్ స్వామి, ఇతర అర్చక స్వాములు వేదమంత్రాలతో స్వామి వారి పవిత్రోత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారి జన్మనక్షత్రం స్వాతీ నక్షత్రం సందర్భంగా శనివారం స్వామి వారి మూలవిరాట్‌కి ఉదయం అభిషేకం, చందనాలంకారం, పూలాంగి సేవ, అనంతరం స్నపన తిరుమంజనం, సాయంత్రం స్వర్ణ గరుడవాహన సేవనిర్వహించనున్నట్లు ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు.

## సభా ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలించిన నేతలు



**నెల్లూరు ఏప్రిల్ 6, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని ఎన్‌టిఆర్ నగర్‌లో ఉన్న వేణుగోపాలస్వామి కళాశాల మైదానంలో ఐదు పార్లమెంటు, 35 సెగ్మెంట్లు నేడు సమీక్ష సమావేశం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు సమక్షంలో జరగనుందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి. చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం సోమిరెడ్డి, బీద, అబ్దుల్‌అజీజ్, పెళ్ళకూరు. శ్రీనివాసులురెడ్డిలు జరగనున్న సభా ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలింవారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 9గంటల 30 నిమిషాలకు అందరు రిజిస్ట్రేషన్ చేసుకుని సమావేశ హాలులోకి వెళ్ళాలన్నారు. దాంట్లోని సభ్యులు పొలిట్‌బ్యూరో సభ్యులు, సెంట్రల్ కమిటీ, జోనల్ ఇన్‌చార్జ్‌లు, రెండు పార్లమెంటుల కోఆర్డినేటర్లు, ఎంపీగా పోటీ చేసినవారు, ఎమ్మెల్సేలు, అసెంబ్లీ సెగ్మెంట్ 35 నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర కమిటీల సభ్యులు, బిపి, పిపి, పిపిజీఎస్, మండల, పట్టణ, నగర అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు పాల్గొనాలన్నారు. గ్రాడ్యుయేట్ అభ్యర్ధులు అందరు కలిసి 2500మంది పాల్గొంటారని తెలిపారు. కౌంటర్లలో రిజిస్టర్ చేయించుకుని లోపలికి వెళ్తారన్నారు. అజెండా ప్రకారం ఓటర్ వెరిఫికేషన్, టెలిగ్రామ్ నమోదు, కుటుంబ సాధికారిక నియామక ప్రక్రియ, కార్మిక సంక్షేమం, న్యూట్రిపుల్ యాప్, సోషల్‌మీడియా, అక్రమ అరెస్టులు లాంటి అనేక కార్యక్రమాలు న్యాయ విభాగం ఉంటుంది, బాదుడే బాదుడు కార్యక్రమం సమీక్ష ఉంటుందన్నారు. మధ్యాహ్నం వరకు తరువాత ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి గురించి చంద్రబాబునాయుడు మాట్లాడుతారన్నారు. ఎవరైతే అర్హులకు మాత్రమే లోపలికి వెళ్ళే అవకాశం ఉంటుందని దానిని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని, ఇతరుల కోసం ఇక్కడ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. వైసీపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై మంగళగిరి నుండి వచ్చిన కొన్ని టీమ్ సభ్యులు వాటిని తెలియచేస్తారన్నారు. సాయంత్రం 5గంటలకు పూర్తి అయిపోతుందని తెలిపారు. అన్ని సౌకర్యాలు సంపూర్తిగా ఉన్నాయని వారు సంతృప్తిని వ్యక్తంచేశారు.

## లబ్ధిదారులకు వాహనాలు పంపిణీ




**నెల్లూరు అర్బన్, ఏప్రిల్6, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం కింద మత్స్యకారులకు జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆనం ఆరుణమ్మ జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్‌తో కలిసి ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాలను మంత్రి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మత స్యకారులకు అన్ని విధాల అండగా నిలుస్తూ, వారు ఆర్ధికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మినీ ఫిష్ అవుట్లెట్లు ఏర్పాటు, మత్స్యశాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మత్స్యకారులకు మత్స్యసంపదను తరలించుటకు, విక్రయించుటకు వీలుగా ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన కింద అందజేస్తున్న ఈ వాహనాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

ఎస్సీ ఎస్టీలకు 60శాతం, ఇతరులకు 40శాతం సబ్సిడీతో ఈ వాహనాలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజల అవసరాలకు క్షేత్రస్థాయిలో గుర్తించి, వారికి అన్ని విధాల తోడ్పాటును ఇవ్వడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తొలుత ద్విచక్ర వాహనాలు 18, ఒకత్రిచక్ర వాహనం, మూడు లైవ్ ఫిష్ వెండింగ్ వాహనాలను మంత్రి చేతులమీదుగా మత్స్యకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, జడ్పిసీఈఓ చిరంజీవి, ఏడి ప్రసాద్, మత్స్యశాఖ సిబ్బంది, మత్స్యకారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల అవగాహన అవసరం

**నెల్లూరు ఏప్రిల్ 6, ప్రభాతవార్త-వైద్యం** ఆరోగ్యం పట్ల ప్రజలందరూ తప్పనిసరిగా అవగాహన కలిగిఉండి తగు జాగ్రత్తలు తీసుకుంటే తద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య తెలిపారు. గురువారం నగరంలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విలేఖరులతో మాట్లాడారు. రోజురోజుకు సమాజంలో నాన్ కమ్యూనికబుల్ డిసీజస్ పెరుగుతున్నాయన్నారు.

ఇలాంటి సమస్యలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు 1948 ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ వరల్డ్ హెల్త్‌డేని ప్రకటించిందన్నారు. అప్పటి నుండి ప్రజారోగ్యంపై చైతన్య కార్యక్రమాలు చేస్తుందన్నారు. అందులో భాగంగా వైద్య శాఖ, ఐ3 సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ పెరేడ్‌గ్రౌండ్ నుండి ఏసీ స్టేడియం వరకు నర్సింగ్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, అధికారులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు.

ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేసిందన్నారు. ఎప్పటికప్పుడు ఆరోగ్యశ్రీలో కొత్తకొత్త జబ్బులు చేరుస్తూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత వైద్యసేవలు అందిస్తుందన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జిల్లావ్యాప్తంగా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ భాస్కర్, డెమో అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన రఘునాదరెడ్డి



**సంగం ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**సంగం మండలం కొరిమెర్ల సచివాలయం పరిదిలోని తలుపూరుపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మరో గొప్ప కార్యక్రమం ప్యామీలి డాక్టర్ వ్యవస్దను ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి ప్రారంభించారు. అనంతరం రఘునాదరెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసిన ఒ చరిత్ర అని ఆయన ప్రశంసించారు. ఇంత వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా వైసిపి ప్రభుత్వం చేసిందని అన్నారు. నెలలో రెండు సార్లు ప్రతి సచివాలయం నందు స్పెషలిస్టు డాక్టర్ ద్వారా ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని చెప్పారు. ప్యామిలీ డాక్టర్ అనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు రావుల ప్రసాద్‌గౌడ్, ఎంపిటిసి సభ్యులు కరిముల్లా, మండల వైసిపి నాయకులు ప్రసాద్, మల్లికార్జున, డాక్టర్ ప్రతిమ, డాక్టర్లు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి బిజెపి కార్యక్రమం

**బుచ్చి ఏప్రిల్ 6 ప్రభాతవార్త**: భారతీయ జనతాపార్టీ ఓబిసి మోర్చ రాష్ట్ర అద్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ పిలుపు మేరకు ప్రతి ఇంటికి బిజెపి గ్రామగ్రామని ఓ.బి.సి అనే కార్యక్రమాన్ని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 3,4 వార్డులలో బిజెపి మండలాద్యక్షులు గండి రఘురామయ్య ఆద్వర్యంలో ఓబిసి మోర్చ జిల్లా అద్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ అద్యక్షతన నిర్వహించారు. తొమ్మిది సంవత్సరాలు బిజెపి కేంద్ర ప్రభుత్వంలో చేసిన ఓబిసిల సంక్షేమాన్ని చాటి చెబుతాం అనే నినాదంతో ఈనెల 14 వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా పది వేల గ్రామాలలో పూర్తి చేయాలన్న లక్ష్యంతో బిజెపి ఓబిసి మోర్చ రాష్ట్ర నాయకులు రొంగల శ్రీనివాస్ పిలుపు మేరకు ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈకార్యక్రమంలో బిజెపి, ఓబిసి నాయకులు గంజం పెంచలప్రసాద్, కోసూరు వెంకట సుధీర్, మహిమలూరు సతీష్, షేక్ ఖాదర్‌భాషా, సన్నపురెడ్డి అంకిరెడ్డి, మాటేటి రత్న ప్రసాద్, పెజ్జాయి క్రిష్ణారెడ్డి, బాల రాఘవరెడ్డి, గుంజి మల్లికార్జున, దేవండ్ల వెంకటేశ్వర్లు, సంజీవ్‌కుమార్, చీమల హరినారాయణ, పడవల సురేష్, తాటిపర్తి పెంచలయ్య, సయ్యద్‌చాను, నిడిగల్లు శ్రీదర్, గంజం పెళ్లూరు జయ ప్రకాష్, పెళ్ళూరుసుధీర్, పెజ్జాయి, ప్రసన్నకుమార్, గంజం సునీల్, పాడేటి నవీన్, పెంచలచరణ్, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వింజమూరులో అరుదైన మోకాలి ఆపరేషన్ విజయవంతం



**వింజమూరు, ఏప్రిల్6ప్రభాతవార్త:**వింజమూరులోని షఫి మల్టీ స్పెషాల్టీ హాస్పెటల్లో ఒక మహిళకు అరుదైన మోకాలు కీళ్ళమార్పిడి శస్త్రచికిత్సను డాక్టర్ షఫి తనయుడు డాక్టర్ షర్ఫుద్దీన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వింజమూరు మండలానికి చెందిన కుప్పాల వరలక్ష్మి 10సంవత్సరాలుగా మోకాలు వంకర తిరిగి నడవలేని స్థితిలో ఉన్న ఆమె అనేక వైద్యశాలలకు వెళ్ళి సరైన వైద్యం దొరక్క ఇటీవల తనవద్దకు వచ్చిందన్నారు. స్పందించిన తాను ఆమెకు మనోధైర్యం కల్పించి ఆపరేషన్ చేయడంతో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. నడవలేని స్థితిలో ఉన్న ఆమె ప్రస్తుతం నడుస్తూ ఎంతో ఉత్సాహంగా ఉందన్నారు. ఇలాంటి శస్త్ర చికిత్సలు పెద్ద పెద్ద కార్పోరేట్ హాస్పెటల్స్ జరుగుతుంటాయని, కానీ వింజమూరు లాంటి ప్రాంతాల్లో ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా జరగడం మొదటిసారి అని షర్ఫుద్దీన్ తెలిపారు. డాక్టర్ షఫి మాట్లాడుతూ తన తనయుడు ఆర్థోపెడిక్ డాక్టర్‌గా ఎంతో ఉన్నతమైన వైద్యశాలలో సేవలందించాలని కోరినప్పటికీ ఉన్నఊరికి మేలు చేయాలనే తను చెప్పిన మాటకు కట్టుబడి వింజమూరులోనే హాస్పెటల్‌ను ఏర్పాటు చేసి ఇలాంటి శస్త్ర చికిత్స చేయడం ఎంతో ఆనందకరమన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా కార్యకర్తలతో సమావేశం



**వింజమూరు, ఏప్రిల్6ప్రభాతవార్త:** వింజమూరు పట్టణంలో ని వైసిపి సీనియర్ నాయకులు , ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, మద్దూరు చిన్నికృష్ణారెడ్డిలను , వైసిపి నాయకులను జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల సుబ్బారెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈసమావేశంలో ఉదయగిరి నియోజకవర్గ వైసిపి భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు. అందరూ ఐక్యతతో కలసికట్టుగా ఉంటూ ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధిని కోరే వ్యక్తి అడుగు జాడల్లో నడవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి మండల మాజీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, దాసరిపల్లి ఎంపిటిసి సభ్యులు సుభాన్, మాజీ ఎంపిటిసి సభ్యులు ఉప్పుటూరు హరి, నాయకులు చేజర్ల సుధాకర్‌రెడ్డి, కల్లూరు రాజారెడ్డి, చేజర్ల యువజన నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం



**కావలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని బిజెపి నేతలు తెలిపారు. కావలి పట్టణ శివాజీ సెంటర్‌లో గురువారం బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంచిపాక కమల, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందంలు మాట్లాడారు. బిజెపి పార్టీ అంత్యోదయ సిద్ధాంతం మీద నిర్మాణమైన పార్టీ అని చెప్పారు. దేశంలో రెండు ఎంపి సీట్ల నుంచి 303 స్థానాలు పెంచుకొని స్వతహాగా రెండు పర్యాయాలు కేంద్రంలో బిజెపి అధికారాన్ని చేపట్టిందన్నారు. ప్రతి కార్యకర్త సిద్ధాంతం, పార్టీ కోసం పనిచేయడం జరిగిందన్నారు. ఎంతోమంది ప్రాణత్యాగాలు కూడా చేశారన్నారు. అలాంటి త్యాగధనుల త్యాగ ఫలమే బిజెపి పార్టీకి అధిక రాష్ట్రాలలో అధికారం వచ్చిందన్నారు. ఇదే సంకల్ప బలంతో ప్రతి బిజెపి కార్యకర్త పనిచేసి రానున్న ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి బావుటా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మందా కిరణ్‌కుమార్, లక్కరాజు భాస్కర్, కోడూరు మురళీకృష్ణ, సుందరశెట్టి సుజి, పరుసు వెంకటేశ్వర్లు, మద్దిశెట్టి నరేంద్ర, పూనూరు మాధవిరెడ్డి, కేతిరెడ్డి విష్ణుతేజరెడ్డి, కామినేని ఉదయలక్ష్మి, తూమాటి తిరుపతిస్వామి, పాతపాటి రమణారెడ్డి, సన్నిగంటి శ్రీనివాసులు, మందా శ్రీనివాసులు, బెల్లంకొండ మాల్యాద్రి, మర్రిబోయిన అనిత, కూరాకుల సవీంద్ర, కటకం మనోజ్‌కుమార్, ముంగమూరు వెంకటరెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెంకుల ఫ్యాక్టరీ రైల్వే గేటు సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతి

**కావలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** కావలి పట్టణ పెంకుల ఫ్యాక్టరీ సంఘం రైల్వే గేటు సమీపంలో గుర్తు తెలియని 50 సంవత్సరాల వయసు కల్గిన మహిళ మృతదేహాన్ని కనుగొన్నట్లు కావలి జీఆర్‌పి ఎస్ఐ పి.అరుణకుమారి తెలిపారు. మృతురాలు రోజ్ కలర్ చీర, బులుగు రంగు లంగా, మెంతు కలర్ జాకెట్ ధరించి వుందని తెలిపారు. ఆచూకి తెలిసిన వారు జీఆర్‌సి ఎస్‌ఐని సంప్రదించాలని ఆమె కోరారు.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను సత్కరించిన బత్తిన అయ్యలరెడ్డి



**కావలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నూతనంగా ఎన్నికైన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలను గురువారం శ్రీ సాయి విద్యాసంస్థల అధినేత బత్తిన అయ్యలరెడ్డి ఘనంగా సత్కరించారు. కావలి ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఈ ఇద్దరు నేతలను దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయ సమస్యలపై వారితో అయ్యలరెడ్డి చర్చించారు.

## ప్రజారోగ్యానికి పెద్దపీట



**వరికుంటపాడు, ఏప్రేల్6, ప్రభాతవార్త:** వై.కా.పా ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని అందులోబాగంగ ఫ్యామిలి ఫిజీషియన్ వైద్యసేవలను అందిస్తుందని పెద్దిరెడ్డిపల్లి ఎం.పి.టి.సి సభ్యురాలు బొల్లా ఆదిలక్ష్మమ్మ అన్నారు. గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యసేవలను పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగ ఆమె మాట్లాడుతు ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజా పరిపాలన సాగిస్తున్నారనివైద్యపరంగ ఎలాంటి సమస్యలు రాకుండ పి.హెచ్.సిల్లో ఇద్దరు వైద్యులను నియమించి ప్రజల గడపవద్దే వైద్యం అందిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాదికారిణి అయేష, ఉపసర్పంచ్ రాజేంద్ర, సి.హెచ్.ఒ రాజశేఖరరాజు, ఎ.ఎన్.ఎమ్ ఉష, వై.సి.పినేతలు బొల్లా మురళి, వెంకటేశ్వర్లు, ఇతర వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంకా బ్రిటీష్ రాజ్యమా.....?



**కొడవలూరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** రైతు ఆధారిత పరిశ్రమలు స్థాపిస్తాం అని మూడువేల ఎకరాలు పై చిలుకు భూమిని సేకరించిన ఇఫ్‌కో కిసాన్ సెజ్ ఎంత మంది రైతులకు ఉపయోగపడింది....20 ఏళ్ల గడిచనా భూమి ఇచ్చిన రైతులకు పరిహారం అందలేదని, రైతులకు సహాకారంగా జనసేనా పార్టీ తరఫన అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. అని జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వెల్లడించారు. కొడవలూరు మండలంలోని రాచర్లపాడు గ్రామ నందు గురువారం స్థానిక జనసైనికులు అభ్యర్ధుల మేరకు జనసేనపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ రాచర్ల గ్రామ రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సేద్యం చేసే రైతులు రాబోయే తరానికి మంచి జరుగుతుందని తలచి భూమి ఇచ్చిన పాపానికి ఆకలి, అనారోగ్యంతో అల్లాడుతున్నారు అని అవేదన వ్యక్తం చేశారు. అంతేగాక 20 ఏళ్లకి పరిహారం అందక పోవటం దారుణం అని తెలిపారు. దాదాపు వెయ్యి ఎకరాలు కోదండరామ స్వామి ఆలయం భూములు, వెయ్యి ఎకరాలు ఇస్రో నిరాశ్రయుల భూములను అసైన్డ్ భూములగా మరికొంత స్థానిక రైతుల ద్వారా మొత్తం సుమారు మూడువేల ఎకరాలు దారాదత్తం చేసిన పెద్దలకు ఎంత ముట్టింది అని ప్రశ్నించారు. రానున్న తరాలకు మంచి జరుగుతుందని, నష్టపరిహారం అందుతుందనీ, ఇంటికో ఉద్యోగం దొరుగుతుందనీ, ఎదురు చూపులు చూస్తున్న స్థానికులకు స్వీపర్లుగా కూడా పెట్టుకోపక పోవటం దారుణం అని పేర్కొన్నారు. కోట్ల రూపాయలకు స్థలాలను ఫ్యాక్టరీలకు అమ్ముతూ రైతులకు కనీస పరిహారం ఇవ్వకుండా స్థానికంగా ఉన్న చెరువుకు పూడిక తీయటానికి కూడా స్థానికులకు హక్కు లేదని జులం చూపిస్తున్న ఈ సంస్థలపై ప్రభుత్వ కంట్రోల్ ఉందా అని విమర్శించారు. భూమని ఇచ్చిన గ్రామాల్లో ఎవరైన కొత్తవారు వస్తే ఎక్కువ సంస్థల వాళ్ళు పహారా కాస్తూ, విడియోలు తీస్తున్నారు అని...ఇంకా బ్రిటీష్ రాజ్యం కొనసాగుతుందా అనిపిస్తుందని తెలియజేశారు. స్థానికంగా ముప్పై సంవత్సరాలుగా నివసిస్తున్నా,... ఇప్పటికీ ఇంటి ధ్రువపత్రం కనీసం పొందలేదని స్థితిలో ఉన్న స్థానికులకు అండగా నిలబడతామని, ఈ సమస్యను జనసేన పార్టీ వ్యవస్థాకుడు పవన్ కళ్యాణ్ దృష్టి వరకు తీసుకెళ్లి వారికి పరిహారం అందేవరకూ పార్టీ తరఫన పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన సైనికులు ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్, చిన్నరాజా, మౌనేష్, స్థానికులు మరియు భూములు ఇచ్చిన రైతులు పాల్గొన్నార.

## మా నమ్మకం నువ్వే జగన్



**ముత్తుకూరు, ఏప్రిల్6, ప్రభాతవార్త:** సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండలంలోని తాళ్లపూడి సచివాలయంలో పరిధిలో మా నమ్మకం నువ్వేజగన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైసీపీ మండల కన్వీనర్ మెట్టావిష్ణువర్ధన్‌రెడ్డి, జిజిఎస్ మండల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, పాల్గొని కన్వీనర్లకు, గృహసారధులకు రేపు జరగబోయే మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి వైసీపీసీనియర్ నాయకులు తిక్కవరపు శివకుమార్‌రెడ్డి, పద్వనాబి రెడ్డి, మామిడిపూడి సర్పంచ్ కాకి మస్తానమ్మ, తాళ్లపూడి ఉపసర్పంచ్ అల్లంపాటి గోపాల్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ దువ్వూరు హరికృష్ణ, గౌస్‌భాషా, శ్రీనివాసులు, వైసీపీనాయకులు ఆల్లంపాటి నాగరాజు, కోటా సుధీర్, తాళ్లపూడి మరియు మామిడిపూడి గ్రామపంచాయతీ గృహసార ధులు, గ్రామ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కావలి రైల్వే పట్టాల వద్ద గుర్తు తెలియని మహిళ మృతి



**కావలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల సమీపంలో రైలు పట్టాల వద్ద గుర్తు తెలియని 40-45 సంవత్సరాల వయసు కల్గిన మృతదేహాన్ని గురువారం గుర్తించినట్లు కావలి జీఆర్‌పి ఎస్ఐ పి.అరుణకుమారి తెలిపారు. ఈ మహిళ రైలు నుంచి జారిపడి మరణించినట్లుగా ఆమె తెలిపారు. మృతురాలు బులుగు రంగు నిండు చేతుల టీషర్ట్, పచ్చరంగు ఫ్యాంట్ ధరించి వుందన్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు.

## నగరంలో ప్రారంభమైన ఓలా ఎక్సీరియన్స్ సెంటర్

**నెల్లూరు, ఏప్రిల్6 ప్రభాతవార్త-విద్య:** దేశంలో అత్యుత్తమ, అతిపెద్ద ఈవీ ఎలక్ట్రికల్ కంపెనీ ఓలా దేశవాప్తంగా వారి విస్తరణను వ్యాప్తి చేస్తుంది. గురువారం ఒకే రోజు దేశవ్యాప్తంగా 60కిపైగా ఎక్సీరియన్స్ సెంటర్స్‌ను ప్రారంభించిన చరిత్ర తిరగరాసింది. ఇందులో బాగంగా నగరంలోని స్థానిక మాగుంటలేఅవుట్ మినీబైపాస్ జిఎస్టీ భవన్‌లో నూతనంగా ఎక్సీరియన్స్ సెంటర్‌ను ఆ సంస్థ ప్రారంభించంది. ఈ సందర్భంగా ఓలా మార్కెటింగ్ అధికారి అన్షుల్ ఖండేలాల్ మాట్లాడుతు తమ వాహనాల కొనుగొలు ప్ర క్రియను మరింత సులభతరం చేసేందుకు వినియోగదారులకు మరిన్ని మంచి సేవలు అందించేందుకు గానూ దేశంలోని అన్నీ నగరాల్లో తమ సంస్థ ఆఫ్‌లైన్ ఎక్సీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించటం జరిగిందనా న్నరు. దీనితోపాటూ తమ ఆఫ్‌లైన్ ఉనికిని విస్తరించుకోవటమే తమ ధ్యేయమన్నారు. దేశంలోని అన్నీ మారుమూల ప్రాంతాల్లో కూడా తమ సేవలను విస్తరించే యోచనలో ఉనా న్మని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఎక్సీరియన్స్ సెంటర్స్ వినియోగదారులకు కేవలం 20 కిలోమీటర్ల దూరంలోకి వచ్చాయన్నారు. తమ సెంటర్స్‌లో వాహనదారులకు ఇవి ఎస్-1, ఎస్-2ను టెస్ట్ డ్రైవ్ చేసుకునే వీలును కలిపించామని , అందరూ తమను ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోడిస్వామి కండ్రిగలో పంటకోత ప్రయోగం

**ముత్తుకూరు, ఏప్రిల్6, ప్రభాతవార్త:** మండంలోని బోడిస్వామి కండ్రిగలో గురువారం హరీష్‌రెడ్డి అనే రైతు వేరుశనగ పంటపై కొత్తప్రయోగం చేయడంజరిగింది. జిల్లా సీఈవో సాల్మాన్‌రాజు మాట్లాడుతూ రైతులు వేసిన వేరుశనగ పంటను పరిశీలిస్తున్నామని అందులో భాగంగా ప్రతి రెండు కార్లకి సంబంధించి పరిశీలించి ఆ రైతులు పంటలో పంటప్రయోగం నిర్వహిస్తామని దాన్నిబట్టి ఎంత దిగుబడి వచ్చిందో అనే విషయం తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎస్ఒశోభారాణి, మండ ఏఎస్ఓ వాసుదేవరావు, వ్యవసాయశాఖ సిబ్బంది చందన, జగదీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి



**కందుకూరు, ఏప్రిల్6, ప్రభాతవార్త:**ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోవూరు గ్రామసర్పంచ్ ఆవుల మాధవరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా గురువారం ప్రారంభమైన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా కోవూరులో జరిగిన ప్రారంభోత్సవానికి ఆయన హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటింటికి నాణ్యమైన వైద్యసే వలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం నూతన పథకాన్ని తీసుకొచ్చిందని, ఇందులో భాగంగా ప్రతినె లలో రెండుసార్లు ప్రతి సచివాలయాన్ని కేంద్రంగా చేసుకుని వైద్యశిబిరం నిర్వహిస్తారని, కదలలేనివారిని ఇంటివద్దనే చికిత్స, సలహాలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత అధ్యక్షురాలు ఇంటూరిసుశీల మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ అద్భుతమైన ఆవకాశాన్ని, సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మాచవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్వాతి, హెచ్‌వి సుశీల, ఏఎన్ఎం ఎస్తేర్‌రాణి, సుమతి, లక్ష్మీనారాయణ, హెల్త్ అసిస్టెంట్‌లు గోవిందరెడ్డి, శ్రీధర్‌బాబు, ఆశా కార్యకర్తలు శోభాకుమారి, రజిని తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిషత్తు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**కందుకూరు, ఏప్రిల్6, ప్రభాతవార్త:**జగనన్నేమా భవిషత్తు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ప్రారంభమవుతుందని జెసిఎస్ కన్వీనర్లు, గృహసారధులు, ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 20వ తేదీలోపు నియోజకవర్గంలో పూర్తిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం జగనన్నే మా భవిష య్యత్తు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని జెసిఎస్‌కన్వీనర్లు, పట్టణ వైసీపీ అధ క్షులు రఫీ, కందుకూరు పట్టణ జేసీఎస్ కన్వీనర్ ముప్పవరపు కిషోర్, గణేశం గంగిరెడ్డి, తోకల కొండయ్య, కొండూరి వసంతరావు తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు అండగా ఉంటాం



**ఉలవపాడు, ఏప్రిల్6, ప్రభాతవార్త:** మండలంలోని సుబ్బరాయుడిసత్రం గ్రామంలో రైల్వే గేటు వద్దని గ్రామస్తులు చేస్తున్న నిరసన శిబిరం 6వ రోజుకిచేరింది. గురువారం బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉన్నం నళినీదేవి నిరసన శిబిరంలో పాల్గొనిమాట్లాడుతూ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించడానికి ప్రజాభిప్రాయం సేకరించకుండా ఏకపక్ష వైఖరితో మండల తహశీ ల్దార్, ఆర్డీవో సంతకాలు చేయడం గ్రామస్తులకు అన్యాయం చేయడమేనని అన్నారు. రైల్వేపాస్ నిర్మాణం పూర్తిఅయితే తూఫాను సమయాలలో ఎడువ నుండి వచ్చే వరద నీరు ఈ అండర్‌బ్రిడ్జి జలమయమౌతుందని అన్నారు. సంబంధిత అధికారుల పై విషయాలను దృష్టిలో ఉంచుకొని అండర్ పాస్ నిర్మాంచే ప్రయత్నాలను నిలుపుదలచేయాలని ప్రజలకు సౌకర్యంగా వంతెన నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను రైల్వే డిఆర్ఎం, జిల్లా కలెక్టర్‌దృష్టికి తీసుకువెళ్లి గ్రామ ప్రజలకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలతో పాటు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పధకాలు ప్రజలందరికీ అందాలి



**ఉలవపాడు, ఏప్రిల్6, ప్రభాతవార్త:** మండలంలోని భీమవరం సచివాలయం2 పరిధిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో కందుకూరు శాసనసభ్యులు మాను గుంట మహీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అర్హత కలిగి ఏమైనా పథకాలురాకపోతే తమ దృష్టికి తీసుకురా వాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెప్రాంతాలలో ఇంటికి మెరుగైన వైద్యంఅందించాలన్న సంకల్పంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చారన్నారు. అందులో భాగంగామొట్టమొదటిసారిగా మండలంలోని భీమవరం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తుమన్నారు. అనంతరం కందుకూరు డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రియంవద శాసనసభ్యులకు బీపీ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్.చెంచమ్మ, తహశీల్దార్ హుస్సేన్, కోఆప్షన్ నెంబర్ ఖాధర్ భాషా, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న బొలోరో....ఒకరికి గాయాలు

**ఉలవపాడు, ఏప్రిల్6, ప్రభాతవార్త:** ఉలవపాడు మండలం దక్షిత జాతీయరహదారిపై భీమవరం అడ్డరోడ్డు వద్ద గురువారం మోటార్ బైకును బొలోరోఢీ కొట్టింది. బైక్ నడుపుతున్న వ్యక్తికి తలకు తీవ్రమైన గాయాలు కాగా కావలి వైపు నుండి విజయవాడవైపు వెళ్తున్న బొలెరో ఢీ కొట్టడంతో కందుకూరు మండలానికి చెందిన మందూరి శ్రీనివాసరావుకు తీవ్రగాయాలు కావడంతో హైవే పెట్రోలింగ్ పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ఒక ప్రైవేటు వాహనంలో వైద్యశాలకు తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యసేవల నిమిత్తం 108వాహనంలో ఒంగోలు ప్రభుత ్వ వైద ్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసినట్టు ఉలవపాడు ఎస్సై త్యాగరాజు తెలిపారు.

## రాపూరులో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రారంభం



**రాపూరు, ఏప్రిల్06ప్రభాతవార్త:**రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విలేజ్‌హెల్త్ క్లీనిక్ నందు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రమైన రాపూరు సచివాలయం నందు వైసిపి నాయకులు రాపూరు ఉపసర్పంచ్ బత్తిన పట్టాభి రామి రెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డి, మండలజెసియస్ కన్వినర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్ర రెడ్డి, వేపినాపిపిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సూర్యధర్మేంద్రతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఫ్యామిలీడాక్టర్ కార్యక్రమం ద్వారా 104లో వైద్యులు ప్రతి గ్రామానికి వెళ్లి వైద్య పరిక్షలను నిర్వహిస్తారన్నారు. తద్వారా ప్రజలకుఆరోగ్య సేవలు క్షేత్రస్థాయిలో అందుతాయిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## డివైడర్‌ని ఢీకొన్న కారు...ఒకరు మృతి

**కావలి రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం సర్వాయపాళెం క్రాస్‌రోడ్డు జాతీయ రహదారిపై కారు డివైడర్‌ని ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. కావలి రూరల్ పోలీసుల కథనం మేరకు రెండు రోజుల క్రితం ప్రకాశం జిల్లా కొత్తపట్నంకు చెందిన చినిగి నాగరాజు, ఆయన కుమార్తె అపర్ణ, అల్లుడు శివ, వీరి ఇద్దరు పిల్లలు చిత్తల పద్మ, పురిణి శివానందమ్మలు తిరుమలకు వెళ్లారు. తిరిగి వెళ్తూ కావలి సమీపాన గల సర్వాయపాళెం క్రాస్‌రోడ్డు వద్ద జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి డివైడర్‌ని ఢీకొట్టింది. వీరిని 108లో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. బత్తుల పద్మకు, పురిణి శివానందమ్మలకు బలమైన గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు. చికిత్స పొందుతూ పురిణి శివానందమ్మ(70) మృతి చెందింది.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** కోవూరులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో జగనన్నే మా భవిష్యత్తు ప్రచార సామగ్రిని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 7వ తేద ఇనుంచి 20వ తేది వరకు ఈ కార్యక్రమాన్ని సీనియర్ పార్టీ నాయకులు , మండల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో కలిసి విజయవంతం చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రోజే 30 నుంచి 50 గృహాలకు వెళ్లి పార్టీ అందజేసిన ప్రచార సామగ్రిని, స్టిక్కర్లను ఇంటి యాజమాని అనుమతితో అంటించేలా చర్యలు తీసుకోవలన్నారు. నూరుశాతం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి కోవూరు మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. అనంతరం సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, ఎం. చిరంజీవి, అంజన్‌రావు, వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, విజయసేనారెడ్డి, తదితరులు ఉన్నారు.

## గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా



**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందని ఎస్ఈబీ ఈఎస్ రవికుమార్ అన్నారు. కోవూరులోని సెబ్ కార్యాలయంలో గురువారం ఆయన వాహనాల వేలంపాటలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా అక్రమంగా మదనయం నిల్వలు ఉన్నా, గంజాయి, సారా వంటి నిషేది తమైనవి ఎక్కడైనా ఉంటే వెంటనే 14500 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచి వాటిపై దాడులు చేయడం జరుగు తుందన్నారు. ఇప్పటికే అన్ని కళాశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేంలపాటలో బాక్సర్ మోటార్ సైకిల్ 2900, యాక్టీవా రూ. 49 వేలకు వేలంపాటలో పాడుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆయన ఎస్ఈబీ కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించారు. ఎస్ఈబీ సీఐ నరహరి, ఎస్సై శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

## ఉదో యగుల సమిష్టి కృషితో తొలి విజయం



**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** ఏపీఆర్‌జేఏసీ అమరావతి జాయింట్ యాక్షన్ కమిటీ కృషి ఫలితంగా ఉద్యోగస్తులకు సంబంధించి ఏపీజీఎల్, జీపీఎఫ్, గ్రాడ్యువిటీ పదవీ విరమణ చేసిన వారి బెనిఫిట్స్‌ను పొందడం జరిగిందని, ఇది ఉద్యోగస్తుల తొలి విజయంగా భావిస్తున్నామని ఏపీఆర్‌జేసీ రాష్ట్ర కార్యదర్శి ఆర్. వసంతరాయలు అన్నారు. కోవూరులోని డీఎల్‌డీప కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రభుత్వంలో వివిధ శాఖలకు సంబంధించిన 4 వేల మంది ఉద్యోగులు మృతిచెందారన్నారు. ఏపీఆర్‌జేఏసీ కమిటీ వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించడం జరిగిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఆర్టీసీలో 1200 మందికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా మిగిలిన శాఖలో కూడా ఈ నియామకాలను భర్తీ చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఉద్యోగస్తులకు డీఏపీఆర్‌సీ బకాయిలు ఉన్నాయన్నారు. వీటితో పాటు పే ఫిక్సేషన్ కూడా కొంతమందికి ఇంకా జరగలేదన్నారు. వీటిపై కూడా ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వండ జరిగిందన్నారు. ఈ నెల 5వ తేది నుంచి 29 వరకు రాష్ట్రంలోని ఉద్యోగులందరూ నల్లబ్యాడ్జీలను ధరించి నిరసనలు కొనసాగిస్తారన్నారు. అదేవిదంగా ఈ నెల 8వ తేది నల్ల కండువాలు ధరించి ముఖ్యమైన కూడళ్లలో ఉద్యోగుల డిమాండ్లతో కూడా పోస్టర్లను విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 10వ తేది నల్ల మాస్కులు ధరించి స్పందన కార్యక్రమంలో 26 జిల్లాల్లోని కలెక్టర్లకు ఉద్యోగుల డిమాండ్లపై మెమరాండమ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 11వ తేది సెల్‌డౌన్ కార్యక్రమాన్ని , 12వ తేది జిల్లా కలెక్టరేట్‌ల వద్ద ధర్నా, 15వ తేది మరణించిన , పదవీ విరమణ చేసిన ఉదోనయగుల కుటుంబాలకు పరామర్శ యాత్ర పేరుతో పరామర్శించడం. ఈ నెల 18వ తేది 26 జిల్లాలోని అన్ని కలెక్టరేట్‌ల వద్ద సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై ధర్నా, 20వ తేది ప్రదాన బ్యాంకుల సందర్శన, 25వ తేది అన్ని కలెక్టరేట్‌ల వద్ద కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ధర్నా, 27వ తేది పదవీ విరమణ చేసిన ఉదోనయగుల ఇళ్లకు వెళ్లి పరామర్శ, 29వ తేది అన్ని జిల్లాల్లోని కలెక్టరేట్‌ల వద్ద గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల సమస్యలపై ధర్నా కార్యక్రమాన్ని చేపట్టాలని గురువారం విజయవాడలో జరిగిన ఏపీఆర్‌జేఏసీ సమావేశంలో తీర్మానించడం జరిగిందన్నారు.

## పోలంరెడ్డి పరామర్శలు



**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** కోవూరు సీనియర్ పార్టీ నాయకుడు గాదిరాజు అశోక్‌కుమార్ మాతృమూర్తి నాగేశ్వరమ్మ మృతిచెందిన విషయం విధితమే. ఈ మేరకు గురువారం కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి వారి గృహానికి వచ్చి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. పార్టీ నాయకులు కృష్ణచైతన్య, మల్లారెడ్డి, బాలరవి,నాటకరాణి వెంకట్, ఎం.సుధాకర్, రవీంద్రరెడ్డి,మల్లికార్జున్‌రెడ్డి,నాగేశ్వరరావు,విజయ్‌బాబు,మహేష్, మస్తాన్, వంశీకృష్ణ, టవికుమార్, గోవింద్, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మీ ఊరి వద్దకు మీ చెంతకే ఫ్యామిలీ డాక్టరన కార్యక్రమం నెలకు రెండు సార్లు 14 రకాల పరీక్షలు చేసి మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని ఫ్యామిలీ డాక్టర్ రవిబాబు, డాక్టర్ ఇర్ఫాన్‌లు పేర్కొన్నారు. కోవూరు మండలం గంగవరం పడుగుపాడు పంచాయతీ పరిధిలో ఈ ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ముఖ్యమంగా లేవలేని పరిస్థితిలో ఉనన రోగులకు, అంగన్‌వాడీ పాఠశాలలోని విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమన్నారు. గంగవరం గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమం ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ దిలీప్, ఎంపీహెచ్ఏ శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం ఏఎన్ఎం మనోరమ, సత్యవతి, ఆశా కార్యకర్తలు పావని, హంసవేని, కలగమ్మ, బేబి అపర్ణ, వరలక్ష్మిలు ఉన్నారు.

## పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగవంతం కావాలని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఆయన పంచాయతీరాజ్ ఏఈ పరమేశ్వరలింగం, తదితరులతో కలిసి అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా సమీక్షించారు. నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, పీపుల్ క్లినిక్ నిర్మాణాలు మరింత వేగవంతం కావాలన్నారు. చేపట్టే పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** కోవూరులో గురువారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు రఘురామయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1951 లో దీనదయాల్ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో జనసంఘ ఆవిర్భవించిన పార్టీ 1980 ఏప్రిల్ 6వ తేదిన భారతీయ జనతా పార్టీగా అటల్ బిహారీ వాజ్‌భాయ్ అద్వాని నేతృత్వంలో ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పట్లో పార్టీ 2ఎంపీ సీట్లతో ప్రారంభించిన ప్రస్తుతం 303 సీట్లకు ఎదిగిందన్నారు. దేశంలోనే కాక ప్రపంచ పటంలో సైతం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషితో పార్టీ దిగంతాలకు వ్యాపించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు కె. పెంచల్‌రెడ్డి, నేతలు జనార్ధన్, నగేష్, సుబ్బారావు, రామిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రమణారెడ్డి, బాలకృష్ణ, మల్లికార్జున, ఎల్. సుబ్బారెడ్డిలు ఉన్నారు.

## బోగోలులో 9న మెగా వైద్యశిబిరం



**బిట్రగుంట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో ఈ నెల 9వ తేదిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనంద్‌సాగర్ తెలిపారు. శ్రీ షిర్డీ సాయిబాబా సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వర్గీయ బచ్చు అమరా జయంతిని పురస్కరించుకొని మందిర 11వ వార్షికోత్సవం సందర్భంగా నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెగా వైద్య శిబిరంలో గుండె, న్యూరాలజీ, ఎముకలు, కీళ్ళ నిపుణులు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, కిడ్నీ, క్యాన్సర్ నిపుణులు పాల్గొంటారని కావున రోగులు తమ పాత రిపోర్టులతో ఉచితంగా వైద్యం, సలహాలు పొందవచ్చునని తెలిపారు. 8వ తేదిన సాయి మందిరంలో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు వుంటాయని పేర్కొన్నారు.

## బోగోలులో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ప్రారంభం



**బిట్రగుంట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త** బోగోలు మండలం కోవూరుపల్లి పిహెచ్‌సి పరిధిలో గల బిట్ 3 సచివాలయంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్‌ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో గడపగడపకు వైద్య సేవలందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సాధారణ వైద్య సేవలతో పాటు ప్రసూతి ఆరోగ్య సంరక్షణ, రక్తహీనత పరీక్షలు, పాఠశాలలో వైద్య పరీక్షలు, అంగన్‌వాడీ కేంద్ర సందర్శన, మంచాన వున్న రోగుల గృహ సందర్శన వంటివి చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, గ్రామ సర్పంచ్ అనిత, ఉపసర్పంచ్ యం.జనార్దన్‌రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ బి.ప్రవీణ్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బేతనీయపేటలో తాగునీటి ఎద్దడిని పరిష్కరించిన ఇవోపిఆర్‌డి



**బిట్రగుంట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీ బిట్ 2 సచివాలయ పరిధిలో బోర్ మరమ్మతుకు గురై తాగునీరు సక్రమంగా రావడం లేదని ప్రజలు ఫిర్యాదు చేయడంతో మండల ఇవోపిఆర్‌డి శ్రీదేవి స్పందించారు. తక్షణమే ఆ ప్రాంతానికి వెళ్లి 24 గంటల్లో సమస్యని పరిష్కరించారు. అనంతరం కోవూరుపల్లి సచివాలయాన్ని పరిశీలించారు. ఆమె వెంట సచివాలయ సిబ్బంది వున్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి



**కోవూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** ప్రభుత్వం అందించే ప్రతి పథకం అర్హత కలిగిన వారందరికీ అందించేలా వలంటీర్లు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. కోవూరులోని గ్రామ సచివాలయం 2 పరిధిలో గురువారం వలంటీర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18,19,20 తేదీల్లో ఈ ప్రాంతాల్లో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని దానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పారదర్శకంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా వలంటీర్ల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి చందన, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**ఆత్మకూరు,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్ళి మన ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించేందుకు ఏర్పాటు చేసిన జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పేర్కొన్నారు.గురువారం ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్ పోస్టర్, వీడియో క్లిప్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7నుండి 20వ తేదీ వరకు 14రోజులపాటు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటికి సచివాలయ కన్వీనర్లు , గృహసారథులు వెళ్ళి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించలాని సూచించారు. పథకాలు పొందిన లబ్ధిదారులు సంత ృప్తిగా ఉన్నారాలేదా , ప్రభుత్వం మీద ప్రనజల స్పందన తప్పక నమోదు చేయాలని సూచించారు. ప్రజల్లోకి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీ నర్లు, గృహ సారథులందరూ విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. అనంతరం నువ్వే మా నమ్మకం జగనన్న కిట్లను అందజేశారు.

## నేడు సోమశిలలో మా నమ్మకం నువ్వే జగన్



**అనంతసాగరం,ఏప్రిల్6ప్రభాతవార్త:** అనంతసాగరం మంలం సోమశిలలో నేడు మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభిస్తారని మండల సచివాలయ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి తెలిపరు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేక పాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. వైఎస్ ఆర్‌సిపి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్ర మంలో జగనన్న ప్రభుత్వం ఈ నాలుగేళ్ళలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించడానికి రాజకీయంగా , సామాజిక హోదాతో సంబంధం లేకుండా ప్రతి ఇంటికి చేరుకోవడమే లక్ష్యమన్నారు. వైసిపి మండల కన్వీ నర్ , జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన తెలిపారు.

## గృహసారధులు,వాలంటీర్ల సమావేశం



**బిట్రగుంట,ఏప్రేల్6,ప్రభాతవార్తః** బోగోలు మండలం విశ్వనాధరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో గురువారం గృహసారధులు,సచివాలయ కన్వీనర్లు,గ్రామ వాలంటీర్ల సమావేశం జరిగిం ది.ఈ సందర్బంగ మండల వై.సి.పి కన్వీర్ మద్దిబోయిన వీరరఘు మాట్లాడుతు ఈనెల 7వతేదీనుండి మానమ్మకం జగనన్ననీవే అనే కార్యక్రమాన్ని గ్రామ వాలంటీర్లు,సచివాలయ కన్వీనర్లు గృహసారధులతో కలసి పకడ్బం దీగ నిర్వహించాలన్నారు.ప్రతి ఇంటికి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయం సేకరించడంతోపాటు గత ప్రభుత్వ విధానాలు జగనన్న సంక్షేమపదకాలపై అభిప్రాయాలు సేకరించి బుక్‌లెట్‌లో నమోదు చేయాలన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండూరి మంజుల,ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు,ఎం.పి.టి.సిలు ఏ.కె సుందర్‌రాజు,మద్దిబోయిన పద్మ పార్టీ నేతలుగండూరి శ్రీనివాసులు,ఎం.శేఖర్,బి.నిర్మల్‌కుమార్, వాలంటీర్లు పాల్గొన్నారు.మండలంలోని అన్ని గ్రామాలలోకూడా ఈకార్యక్రమంపై సమావేశాలు నిర్వహించారు.

## జికెట్రస్టు సహకారంతో ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో పరిశుభ్రత

**ఉదయగిరి ఏప్రిల్ 6 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాళెం గ్రామంలో గల ప్రాధమిక ఆరోగ్యకేంద్రం కొన్ని నెలల క్రితంవిద్యుత్ షార్టు సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదానికి గురైంది.ప్రమాదవశాత్తు వైద్యభవనంలోనిపర్నిచర్ సుమారుగా బిల్డింగ్ మొత్తం పూర్తిగా ద్వంసం అయ్యాయి.అప్పటి నుండివాడుకలోలేని వైద్య భవనం లోని ప్రాంగణం అంతా కంపచెట్లు ముల్ల కర్రలతో విషపురుగులతోఅవరణ మంతా భయానాకంగా తయారైంది.ఈక్రమంలో ప్రభుత్వం మరమ్మత్తులు చేయించి వైద్య భవనాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా ప్రయత్నాలు చేసింది.వైద్యశాలకు వచ్చే సిబ్బందికిరోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా గండిపాళెంకి చెందిన జిఎంకె ట్రస్టు అధినేత గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి తన సొంత నిదులు ఖర్చు చేసి వైద్యభవనం ప్రాంగణం అంతా జెసిబితో శుభ్రం చేయించా రు .వైద్యశాల ఆవరణంలో పూలమొక్కలు,పలసాయాన్ని ఇచ్చే చెట్లు నాటించేందుకు చర్యలు చేపట్టారు.ఈకార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు బి వెంకటేశ్వర్లు,ఎస్‌కె ఘపూర్, తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో వృద్దాశ్రమాన్ని నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించాలి



**కావలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వృద్దాశ్రమాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మించేందుకు సరైన స్థలాన్ని మంజూరు చేయాలని కావలి ఎల్డర్స్ క్లబ్ బాధ్యులు కోరారు. గురువారం కావలి ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కావలి ఆర్డీవో శీనానా యక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఈ క్లబ్ గౌరవాధ్యక్షులు దుగ్గిశెట్టి బాలయ్య, అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు కె.గోపీకృష్ణ, చాకలకొండ శారద, జాయింట్ కార్యదర్శులు పార్వతీ శంకర్, విద్యావతి, గద్దె వెంకటేశ్వర్లు, సభ్యులు రహంతుల్లా, మధురాంతకం నళిని, బి.లలితకుమారి, స్వర్ణలతలు పాల్గొని మాట్లాడారు. బిడ్డల నిరాదరణకు గురై ఇంటి నుంచి తరిమివేయబడిన వృద్ద తల్లిదండ్రుల్ని అక్కునచేర్చుకొని సేవ చేయాలన్న తపనతో ఎల్డర్స్ క్లబ్ వృద్దాశ్రమాన్ని నిర్మించాలన్న తపనతో ముందుకు వచ్చామన్నారు. ఆదరణ లేని వృద్దులకు వసతి, ఆహారం, వైద్య సదుపాయాలు కల్పించేలా వృద్దాశ్రమాన్ని రూపొందిస్తామన్నారు. సరైన స్థలాన్ని మంజూరు చేసేలా సహాయ సహకారాలు అందించాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, కావలి ఆర్డీవో శీనానాయక్‌ను కోరడం జరిగిందన్నారు. విదేశాలలో దూర ప్రాంతాలలో నివసించే సంతతి వున్న ఈ రోజుల్లో అన్ని వసతులతో వృద్దా శ్రమాన్ని నిర్మిస్తే తగిన నగదు చెల్లించి వుండేందుకు సిద్దపడే వృద్దులు వున్నారన్నారు. పెద్దపెద్ద నగరాల్లోని వృద్దాశ్రమాలకు వెళ్లలేక ఒంటరిగా వుండలేక ధీనావస్థలో ఎంతో మంది వృద్దులు వున్నారని తెలిపారు. అందుచేత వృద్దాశ్రమ నిర్మాణానికి అనువైన స్థలాన్ని కావలి పట్టణానికి అతి చేరువులో కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. కావలి రైల్వే స్టేషన్‌లో వృద్దులకు లిఫ్ట్ సౌకర్యం కల్పించాలన్నారు. అంతేకాకుండా కావలిలో ఎలక్ట్రికల్ శవదహన మహాప్రస్థానాన్ని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన ఎవరైనా 600 రూపాయలు సభ్యత్వ రుసుము చెల్లించి ఎల్డర్స్ క్లబ్‌లో సభ్యులై పలు ప్రయోజనాలను పొందాలని వారు కోరారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందిం చారన్నారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి వృద్దాశ్రమానికి అనువైన స్థలాన్ని కేటాయించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారన్నారు.

## పరిష్కారం కానప్పుడు పోరాటమే

**నెల్లూరు ఏప్రిల్ 6, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికార పార్టీ ఎమ్మెల్యేగా నాలుగేళ్ళుగా ముఖ్యమంత్రి కార్యాలయం చుట్టూ, మంత్రుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగినా, సీఎం స్వయంగా హామీలు ఇచ్చినా, జీవోలు ఇచ్చినా ఒక్కటి కూడా పరిష్కారానికి నోచుకోకపోవడం ఎవరి తప్పిదమో నన్ను విమర్శించే అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, సకల శాఖామంత్రి సమాధానం చెప్పాలని నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశాడు. గురువారం ఉదయం నుండి హౌస్ అరెస్టులో ఉన్న కోటంరెడ్డి ఇంటిలోనే అనుచరులతో కలిసి జలదీక్షకు బదులుగా నిరసన దీక్ష చేపట్టి సాయంత్రం 5గంటలకు దీక్షను విరమించారు. అనంతరం దీక్ష శిబిరంలో మీడియాతో మాట్లాడారు. పొట్టేపాలెం కలుజుపై వంతెన, ములుముడి కలుజుపై వంతెన, పొట్టేపాలెం-తాడిపత్రి రోడ్డు నిర్మాణం కోసం తాను అనేక దఫాలు సీఎంని కలవడంతో ఆయన స్వయంగా మూడు సంవత్సరాల 11నెలల క్రితం ఆ పనులు మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చారని, అయితే ఇంతవరకు ఒక్క పని కూడా టెండర్లు పిలవడంగాని, పనులు మంజూరు చేస్తూ సంబంధిత శాఖలు ఆదేశాలు ఇవ్వడం గాని జరగలేదంటే దీని వెనుక ఎవరి కుట్ర ఉందని, సీఎం ఆదేశాలకు కూడా దిక్కులేకపోతే తాను ఎవరికి చెప్పుకోవాలన్నారు. ఒక్క అధికార పార్టీ ఎమ్మెల్యేగా తాను దాదాపు 4 ఏళ్ళపాటు రూరల్ నియోజకవర్గంలో సామరస్యంగా పోరాడి అలసిపోయి ఇక భరించలేక గట్టిగా మాట్లాడానన్నారు. జలదీక్షను ప్రభుత్వ పెద్దలు పోలీసులతో బలవంతంగా ఆపించారన్నారు. ఆమంచర్లలో పారిశ్రామిక వాడ నిర్మాణం కోసం గత ప్రభుత్వం 500 ఎకరాలు సేకరించి, భూ యజమానులకు నష్టపరిహారం కూడా చెల్లించారని ఇంతలో ప్రభుత్వం మారి ఈ ప్రభుత్వం ఏర్పడడంతో ఆ భూములను అటవీశాఖ భూములుగా పేర్కొంటూ పారిశ్రామికవాడ నిర్మాణాన్ని అడ్డగోలుగా ఆపేయడంలో వేలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగావకాశాలు కోల్పోవడం జరిగిందన్నారు. తాను ఎంతగా పోరాడినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కారం చేయాలని సీఎంని అనేకసార్లు కలవడం జరిగిందన్నారు. నెల్లూరు దర్గా అభివృద్ధికి రూ.15కోట్లు సీఎం మంజూరు చేసినా ఆర్థికశాఖ విడుదల చేయకపోవడం సీఎం కార్యాలయానికే సిగ్గుచేటన్నారు. తాను ఎంతో పోరాడి కొమ్మరపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేయించినా కాంట్రాక్టర్ బిల్లులు రావడం లేదని ఆ పనిని మధ్యలోనే వదిలేశారని, అధికారులకు ఎంత మొరపెట్టుకున్నా పట్టించుకోలేదన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వం అడ్డగోలు ఆరోపణలు చేయడం మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ఉదయం నుండి జలదీక్షకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పక్షాల నాయకులు, తన అనుచరులు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర మంత్రి కిషోన్‌రెడ్డిని కలిసిన జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా



**బుచ్చి ఏప్రిల్ 6 ప్రభాతవార్త** కోవూరు శాసన సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశానుసారం భారతీయ రక్షణ మంత్రిసాంకేతిక సలహాదారు గుండా సతీష్‌రెడ్డి తో కలిసి ఆలయ అభివృద్ధి కోసం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు కలిశారు. ఈ సందర్భంగా అమ్మవారి శేషవస్త్రం ప్రసాదాలు కేంద్ర మం త్రికి అందజేశారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అ నుకొని వున్న దక్షణం వైపు పెన్నానదికి 10 కోట్లతో సిమెంట్ వాల్,సుమారు 5 కోట్ల వ్యయంతో100 నూతన వసతి గదుల సముదాయం 12 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ దేవస్థానం గర్బా లయం పునర్నిరా ్మణం పలు అభివృద్ధి కార ్యక్రమాలు 27 కోట్లు వ్యయంతో కేంద్ర ప్రభుత్వ నిధులు మం జూరు చేయవలసిందిగా పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు నివేదికను అందజేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈనెల 24,15 తేదిలలో నెల్లూరు పర్యటనలో బాగంగా దేవస్థానంకు విచ్చేసి స్వామి అమ ్మవార్లను దర్శించుకోవలసిందిగా పుట్టా ఆహ్వానించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**పొదలకూరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త** గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పొదలకూరు మండలంలోని బ్రాహ్మణపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మనుబోలు మండలం మడవనూరు గ్రామానికి చెందిన పీడూరు వెంకట రమణారెడ్డి బుధవారం సాయింత్రం బ్రాహ్మణపల్లి వద్ద రోడ్డు పక్కన ఆగివున్న ట్రాక్టర్ నుండి గడ్డిదింపుకుంటున్న క్రమంలో మనుబోలు నుండి పొదలకూరు వైపు వేగంగా వెలు తున్న కారు ఢీకొనడం ఆ ఘటన చోటు చేసుకుంది. సంఘటనలో గాయపడిన వెంకరమణారెడ్డిని 108వాహనంలో పొదలకూరు ప్రభుత్వవైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యంకోసం నెల్లూరుకి డాక్టర్లు సిపారస్ చేశారు.నెల్లూరు జిజిహెచ్‌లో చికిత్స పొందుతురమణారెడ్డి మరణించినట్లు పోలీసులు తెలిపారు. మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇంద్రకీలాద్రిపై స్వామి అమ్మవార్లను దర్శించుకున్న పుట్టా దంపతులు



**బుచ్చి ఏప్రిల్ 6 ప్రభాతవార్త** జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు ఆయన సతీమణి పుట్టా లక్ష్మీకాంతమ్మ విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వెలసియున్న శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ వారిని స్వాగతించి ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి శేషవస్త్రములు, చిత్రపటం, తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## ఫ్లెక్సీలకి బదులు గోడరాత ప్రచారం




**నెల్లూరు ఏప్రిల్ 6, ప్రభాతవార్త-వైద్యం** రోజురోజుకి పెరిగిపోతున్న కాలుష్యం, ప్లాస్టిక్ బూతాన్ని, వాతావరణ అనర్ధాలన్నింటినీ అంతమొందించాలనే ఉద్దేశ్యంతో బిజేపీ, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో గోడ వ్రాత ప్రచారాన్ని ప్రారంభించామని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని ముత్తుకూరు బస్టాండు కళ్యాణిఫిలిమ్స్ సమీపంలో గోడ రంగుల వ్రాతలను భరత్‌కుమార్ ప్రారంభించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఫ్లెక్సీల వాడకాన్ని కూడా తగ్గిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా బీజేపీ ప్రచారాన్ని ప్రతి మండలం, గ్రామ గ్రామాన గోడ రంగుల వ్రాతల ద్వారా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కందికట్ల.రాజేశ్వరి, గంటా.విజయశ్రీ, ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి కుడుముల. గిరికుమార్‌గౌడ్, అశోక్‌నాయుడు, షాజహాన్, సాయి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## అనంతమడుగులో గడపగడపకు మన ప్రభుత్వం



**సైదాపురం ఏప్రిల్6 ప్రభాతవార్త** మండల పరిధిలోని అనంతమడుగు గ్రామ సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్ కమ్యునీటి డవలప్‌మెంట్ చైర్మన్‌తిరుపతి వైసిపి జిల్లా అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, గురువారంగడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి ఆయా కుటుంబ సభ్యులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటు ప్రభుత్వం ద్వారా వారు పొందిన సంక్షేమ పదకాల లబ్దిని తెలిపే బుక్‌లేట్‌ను అందించారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్న సంక్షేమపధకాలపై ప్రజలకుఅవగాహన కల్పించారు .గ్రామాలలోని సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు అదికారులకు ఆదేశాలు ఇచ్చారు. నృత ్యకళా సంగీత అకాడమి చైర్మెన్ పొట్టేళ్ళశిరిషా ,మండల జెసిఎస్ కన్వీనర్ మన్నారపు రవికుమార్,ఎంపిడిఒ వెంకటేశ్వర్లు ,తహసిల్దారు విజయలక్ష్మీ,నాయకులుజనార్దన్‌రాజు ,ప్రభాకర్‌రెడ్డి,శివకుమార్, సుధాకర్‌యాద వ్,సుబ్బారెడ్డి, వెంకటరమణ య్య,ఈశ్వర్‌రాజు,ప్రసాద్‌రాజు,బాస్కర్‌రావు,తదితరనా యకులు ,మండలాధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దంపతులను సత్కరించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**కావలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి దంపతుల్ని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సత్కరించారు. కావలి ఎమ్మెల్యే నివాసానికి గురువారం తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వెళ్లారు. ఎమ్మెల్యే దంపతులకు పూలబొకె అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆయన ఎమ్మెల్యేతో కొంతసేపు ముచ్చటించారు. ప్రైవేట్, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై పర్వతరెడ్డి చర్చించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు పొనుగోటి అనూరాధ, దామిశెట్టి సుధీర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటింటికీ వైద్య సేవలు



**కావలి రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త** పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ప్రతి గ్రామం నందు నెలకు రెండు రోజులు చొప్పున వైద్య సేవలు అందించడం జరుగుతుందని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామ పంచాయతీ సచివాలయం నందు గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పాల్గొన్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు 104 అంబులెన్స్‌ను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ టీచర్స్ ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత మొట్టమొదటి సారిగా కావలి నియోజకవర్గానికి విచ్చేసి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రావడం చాలా సంతోషంగా వుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చి కోట్లాది మంది ప్రజల ప్రాణాలు కాపాడారన్నారు. అలాగే తండ్రికి తగ్గ తనయుడుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రెండు అడుగులు ముందుకు వేసి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విద్య, వైద్యం, వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. గతంలో వైద్యం కోసం గ్రామాల ప్రజలు పట్టణాలకు వెళ్లే వారని ఇప్పుడు పట్టణానికి వెళ్ళకుండా సచివాలయ పరిధిలో 104 అంబులెన్స్‌లో ఇద్దరు డాక్టర్లు వుండి ప్రజలకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసి మెరుగైన వైద్యం అందించేలా కృషి చేస్తారన్నారు. ఈ మంచి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ పి.బ్రిజిత, ఎంపిపి ఆలూరి కొండమ్మ, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, గౌడ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, సర్వాయపాళెం వైద్యాధికారి, ఎఎన్‌యంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ పథకంతో మెరుగైన వైద్యం



**నెల్లూరు సిటీ,ఏప్రిల్6,ప్రభాతవార్త** మెరుగైన వైద్యం అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారని ఆరోగ్యశ్రీకి రెండోదశ అని నెల్లూరు ఎంపీ,రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.అమంచర్ల గ్రామంలో విలేజ్ క్లీనిక్‌ను,ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని గురువారం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు ఎంతో మేలు చేశారని కొనియాడారు.ఫ్యామిలీ డాక్టర్ కొనసాగింపుతో గ్రామీణ ప్రాంతాలకు ఎంతోమేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సీఎం జగన్మోహన్‌రెడ్డి విద్యా,వైద్యంతోపాటు సంక్షేమ పథకాలకు కూడా ఎంతో ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు.కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి,విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి,జాయింట్ కలెక్టర్‌కూర్మనాథ్,ఈఎంహెచ్‌ఓ పెంచలయ ్య,రూరల్‌మండలాధ్యక్షుడువిజయ్‌కుమార్, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి,స్థానిక సర్పంచ్‌లు,నెల్లూరు నగర కార్పొరేటర్లు,వైసిపి నేతలు,స్థానికులు పాల్గొన్నారు.

## సంగమేశ్వ దేవస్థానం చైర్మన్‌గా పెరుమాళ్ళ రవీంద్రబాబు



**సంగం ఏప్రిల్ 6 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని శ్రీకామాక్షిదేవి సమేత సంగమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా పెరుమాళ రవీంద్రబాబు ప్రమాణాస్వీకారం చేశారు.అలాగే నూతన పాలక మండలీ సభ్యులు కూడా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభిమానులు, నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.

## రైలు ఢీకొనడంతో వ్యక్తి మృతి



నెల్లూరు క్రైమ్,ఏప్రేల్6,ప్రభాతవార్తః నగరంలోని వేదాయపాళెం రైల్వేస్టేషన్ వెంకటాచలం రైల్వేస్టేషన్‌లమద్య గురువారం తెల్లవారుజామున షుమారు 40 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి మృతిచెందాడన్న సమాచారం రావడంతో సంఘటనా స్తలానికి చేరుకున్న రైల్వేపోలీసులు గుర్తు తెలియని వ్యక్తి మృతిఅని కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.రైల్వే పోలీసుల వివరాల ప్రకారం తెల్లవారు జామున రైల్లో ప్రయాణిస్తున్నపుడు ప్రమాదవశాత్తు నిద్రమత్తులో జారిపడి మరణిం చాడ లేక ఉద్దేశ్యపూర్వకంగానే ఆత్మహత్య చేసు కోవాలన్న నెపంతో రైలు కిందపడి మరణించాడ అన్న కోణంలో దర్యాప్తుచేస్తున్నట్లు సర్కిల్ ఇ న్స్పెక్టర్ శ్రీనివాసాచారి తెలిపాడు.మృతదేహాన్ని శవ పంచనామాకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తర లించి మృతుడి ఆనవాళ్ళను అన్ని రైల్వే పోలీస్‌స్టేషన్లకు తెలియపరచారు.

## 13వ డివిజన్‌లో అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు



**నెల్లూరు సిటీ,ఏప్రిల్6,ప్రభాతవార్త** నెల్లూరు సిటీ 13వ డివిజన్ యలమవారిదిన్నెలో 1.20కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన వైయస్సార్‌పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మాజీమంత్రి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనీల్‌కుమార్ యాదవ్ జిల్లా పరిషత్‌చైర్పర్సన్ అరుణమ్మ,వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం విజయకుమార్‌రెడ్డి,స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున తదితరులు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికులకు మెరుగైన వైద్యంఅందించేందుకు ఉన్నత ఆశయాలతో ముఖ్యమంత్రి జగనో ్మహన్‌రెడ్డి నాడునేడు పథకం కింద అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రారంభిస్తున్నారన్నారు.సిటీ పరిధిలో 13వ డివిజన్ ప్రాధాన్యతను గుర్తించి అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటుచేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో ఉన్న పలు సమస్యలపై దృష్టి సారించి పూర్తిస్థాయిలోపరిష్కరించేందుకు కృషి చేస్తున్న స్థానిక కార్పొరేటర్ నాగార్జునను అభినందించారు.పార్కుల సుందరీకరణ,విద్యుత్ సమస్యల పరిష్కారం,పాఠశాలల పునరుద్ధరణ వంటి అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించామన్నారు.

## వింజమూరులో వైభవంగా హనుమాన్‌శోభాయాత్ర



**వింజమూరు, ఏప్రిల్6ప్రభాతవార్త:** వింజమూరులో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ భక్త బృందం గురువారం సాయంత్రం స్థానిక చెన్నకేశవస్వామి ఆలయం వద్దనుండి శోభాయాత్రను ప్రారంభించారు. పెద్ద ఎత్తున ఆంజనేయస్వామి భక్త బృందం కాషాయవస్త్రాలు, కిరీటాలు ధరించి చెన్నకేశవస్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం వద్దనుండి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రధాన రహదారివెంట జై హనుమాన్, జై జైహనుమాన్ , జై పవనపుత్రా అంటూ నినాదాలు చేస్తూ స్వామివారిపై ఉన్న భక్తిని చాటుకుంటూ బంగ్లాసెంటర్‌కు చేరుకన్నారు. అక్కడి నుండి స్థానిక జిబికెఆర్ ఎస్టీకాలనీ వద్ద ఏర్పాటు చేసిన ఆంజనేయ స్వామి విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ హనుమాన్ చాలీసా పఠించి పంచదారను పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో హిందూ బంధువులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## కోటంరెడ్డి జలదీక్షకు అనుమతిలేదు : రూరల్ డి.ఎస్.పి



**నెల్లూరు క్రైమ్,ఏప్రేల్6,ప్రభాతవార్తః** నగరంలోని రూరల్ డి.ఎస్.పి కార్యాలయంలో డి.ఎస్.పి వీరాంజనేయరెడ్డి విలేఖర్ల సమావేశం నిర్వహించాడు.ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు గురువారం రోజు నెల్లూరు రూరల్ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తలపెట్టిన జలదీక్షకు అనుమతిలేదని తెలిపారు.ఇందుకు ప్రధానంగ రూరల్ శాసనసభ్యుల ఆరోగ్య పరిస్తితి,జలదీక్ష చేపట్టే కలుజు ప్రాంతం ఇరుకైనది కావడంతో అందులోను పరీక్షల సమయం కావడంవల్ల ఎగువప్రాంతనికి చెందిన విద్యార్దులు పరీక్షలు వ్రాసేందుకు నెల్లూరుకు వస్తుంటారని ఈజలదీక్ష చేపట్టడంవల్ల సమయానికి పరీక్షాకేంద్రానికి చేరుకోలేరని తెలిపారు.అంతేకాక జలదీక్ష కార్యక్రమానికి అదికసంఖ్యలో కార్యకర్తలు హాజరవుతారని పొట్టేప్రాంతం కలుజుప్రాంతం సమీపమంతా నీటితో నిండి వుంటుందని కాబట్టి అక్కడ ఏమైనా జరగరానిది జరిగితే ప్రాణనష్టం జరుగుతుందని ఉద్దేశ్యంతో అనుమతి నిరాకరించామని తెలిపారు.అంతేతప్ప తాము ఎవరికి వ్యతిరేకులము కామని పోలీసులు పనిచేసేది ప్రజల ప్రాణాలను కాపాడటానికే తప్ప ఎవరిని ఇబ్బందిపెట్టడంలేదని వివరించారు.కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి జలదీక్షకు అనుమతికోరి పోలీస్ డిపార్డ్‌మెంటుకు వినతిపత్రాన్ని అందించినపుడు అందులో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటారని స్పష్టచేయలేదని వివరించారు.

